క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

నాగలాపురం: మండలంలోని ఈస్ట్ దళిత వాడలో ఎంపీపీ శ్యామ్, సర్పంచ్ చిన్నదొరై సుధ ఆధ్వర్యంలో యువ నాయకుడు సామ్రాజ్ సమక్షంలో 20 మంది టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అపరంజిరాజు, సత్యవేడు నియోజకవర్గ అబ్జర్వర్ ద్వారకనాథ్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, ఉదయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌ను గెలిపించుకుందాం
– ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కావాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎమ్మెల్సీ, రష అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం ఆయన తొట్టంబేడు మండలం కల్లిపూడిలో ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు సిపాయి సుబ్రమణ్యం సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నేతలు రత్నంరెడ్డి, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, మురళి, భరత్, పెరుమాళ్‌రెడ్డి, బత్తిరెడ్డి, మునిరామిరెడ్డి పాల్గొన్నారు.

కరోనాలో ఆదుకున్న వారిని ఆదరించండి



ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్న బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి కోరారు. పట్టణంలోని 22వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవ చేశారన్నారు. ఆ సమయంలో ప్రతిపక్షాలు ఎవరూ ప్రజలకు అండగా లేరన్నారు. రానున్న ఎన్నికల్లో మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నేతలు కంచి గురవయ్య, చిర్రి నాగేశ్వరరావు, జబీర్, సఫీ, మునికృష్ణ, సాయి, శేఖర్, పవన్‌కుమార్, సుబ్రహ్మణ్యం, రఫీ, జబీర్, ఫయాజ్, భాస్కర్, చాంద్ బాషా, జాకీర్, రెడ్డిబాషా, ఇమ్రాన్, జిలానీ, మెహబూబ్‌బాషా, బత్తెయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసలు



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఉన్నం వాసుదేవనాయుడు

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): బీజేపీ తొట్టంబేడు మండల నాయకులు అమ్మిలినేని అనిల్ కుమార్ వైఎస్సార్‌సీపీలో చేరారు. అనిల్‌కుమార్‌కు ఆయనతోపాటు పార్టీలో చేరిన పలువురు కార్యకర్తలకు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన ఎగువ సాంబయ్యపాళెం పంచాయతీ పరిధిలో సర్పంచి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

పల్లికొండేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

నాగలాపురం: సురుటుపల్లెలో ఉన్న పల్లికొండేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. తిరుపతి డివిజన్ తనిఖీదారు పి.పనిరాజశయన్ పర్యవేక్షణలో ఆలయ ఈఓ రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 47 రోజులుగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 3,73,203 ఆదాయం వచ్చిందని ఈఓ తెలిపారు. అలాగే అన్నదానం హుండీల ద్వారా రూ.24,729 వచ్చినట్లు పేర్కొన్నారు.

ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభం

రేణిగుంట: జీవాగ్రం ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఫుట్‌బాల్ శిక్షణను చర్చి పాస్టర్లు రెవరెండ్ విక్టర్ జయకుమార్, సన్నీ, సతీష్ ప్రారంభించారు.

నన్ను మరోసారి ఆశీర్వదించండి



సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలోని గాండ్ల కులస్తులు తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని మహేష్ కల్యాణ్ సదన్‌లో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో గాండ్ల కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గాండ్ల కులస్తులతో 2014 నుంచి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. గాండ్ల కులస్తుల అభ్యున్నతికి తాను అండగా ఉంటానన్నారు. ఈ ఎన్నికల్లో తనను మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఎం రాజేంద్రప్రసాద్, ఆర్కాడ్ శేఖర్, పాలమంగళం రవి, కళత్తూరు మునిరాజా, ఆర్కాడ్ శంకర్, పాలమంగళం శివ, నీల, విజయశేఖర్, మునిలక్ష్మి, లక్ష్మీగీత, దేశమ్మ, ఆర్కాడు రామమూర్తి, సుబ్రహ్మణ్యం ప్రకాష్, రవి, నింద్ర రవి, షణ్ముగం, మునిగోపాల్, పగడాల రాజు, ఉత్తరాజి శరవణకుమార్ పాల్గొన్నారు.

బోయలు అదృష్టవంతులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: బోయ కులస్తులు చాలా అదృష్టవంతులని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ కులస్తులతో బుధవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో మొదట కన్నప్పకే పూజలు నిర్వహిస్తారన్నారు. అలాంటి భక్తకన్నప్ప బోయ వంశీయులు కావడం ఎంతో అదృష్టమన్నారు. బోయలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బోయ వాల్మీకి సంఘం నేతలు ధన బోయ, నేతలు వెంకటేశ్వర్లు, చిన్న అబ్బయ్య, రఘునాథ్, అంకయ్య, పవన్, నవీన్, బాలు, గని, శివ, శ్రీను, మహేష్, మధు, మోహన్, పగడాల రాజు, స్వర్ణమూర్తి, కంఠా పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



గోవర్ధనగిరిలో నూకతోటి రాజేష్, మాజీ ఎమ్మెల్సీ జయచంద్రనాయుడు

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజేష్ ప్రచారం

పిచ్చాటూరు: ఫ్యాను గుర్తుకు ఓట్లేసి రాష్ట్రంలో సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టాలని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని శివగిరి, సిద్ధిరాజుకండ్రిగ, గోవర్ధనగిరి, కారూరు, అడవికొడియంబేడు, పులికుండ్రం, బంగాళ, ఎస్ఎస్‌బీ పేట, హనుమంతాపురం పంచాయతీలలో రాజేష్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యానుకు ఓట్లేసి తనను సత్యవేడు ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ..

గోవర్ధనగిరిలో మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, అతని తనయులు కందేరి కల్యాణ్ చక్రవర్తితో కలిసి రాజేష్ ప్రచారం చేశారు. జయచంద్ర నాయుడు మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓట్లేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని పిలుపునిచ్చారు. తన స్వగ్రామం గోవర్ధనగిరిలో అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వల్లే సాధ్యమైందన్నారు. నూకతోటి రాజేష్ సతీమణి చైతన్య భాను, మండల పార్టీ అధ్యక్షుడు చలపతిరాజు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ, సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి, సర్పంచ్‌లు భూపతి, కిరణ్‌కుమార్, సతీష్, నారాయణమ్మ, వైఎస్సార్‌టీయూసీ చైర్మన్ మునిరాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేలు, తామరై శెల్వి, శోభన్, విజయమ్మ, రమేష్ రాజు, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, నేతు పాలపద్మనాభం, ప్రభాకర్, చెంచుబాబు, శేషన్, మోహన్‌రెడ్డి, గోవిందన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపిస్తేనే సంక్షేమం

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



రోడ్‌షోలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: వైఎస్సార్‌సీపీని గెలిపిస్తేనే మళ్లీ అభివృద్ధి, సంక్షేమం జరుగుతాయని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మేర్లపాక, ఏర్పేడు, గుడిమల్లం, పెనుమల్లం, రావిళ్లవారికండ్రిగ, పెన్నగడం, పాపానాయుడుపేట, మన్నిమంద, ఎండీ పుత్తూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచార రోడ్‌షో జరిగింది. గ్రామాల్లో ఎమ్మెల్యేకు గజమాలలు, శాలువలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఏర్పేడులో ఎమ్మెల్యే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పేడులో ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడ్ని పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీలివ్వడం.. ఎన్నికల తర్వాత మోసం చేయడం టీడీపీ నైజమని విమర్శించారు. కరోనా విపత్కర సమయంలో బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రజలను పట్టించుకోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సర్పంచ్‌లు గంగాధరం, లలిత, సుబ్రమణ్యం, ఎంపీటీసీ భరత్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, నాగార్జున రెడ్డి, నేతలు హరినాథరెడ్డి, చెంచుముని, మధుయాదవ్, రమణయ్య, ఎస్ఎస్‌చంద్ర, గాండ్ల శివకుమార్, గాలి రవి, కరుణాకరన్, సీవీరమణయ్య యాదవ్, శంకరయ్య, గురునాథం, గాలి గుణశేఖర్ నాయుడు, పరమాల చంద్రశేఖర్, కేశవులురెడ్డి పాల్గొన్నారు.

30 ఏళ్లలో లేని అభివృద్ధి ఐదేళ్లలోనే



ప్రచారం చేస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ఈ ఐదేళ్లలో జరిగిందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో ఆమె నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తన తండ్రి నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నికైన వారు తాము గెలవగానే ప్రజలను వారి మానాన వదలి హైదరబాద్‌కు వెళ్లి వ్యాపారాలు చేసుకునే వారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవ చేసిన ఘనత తన తండ్రికే దక్కిందన్నారు. నేడు ఎన్నికలు రాగానే అన్ని పార్టీలు ఏకమై ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రిని ఎమ్మెల్యే అభ్యర్థిగా, మిద్దిల గురుమూర్తిని గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. హరినాయుడు, జయ, గణేష్, కృష్ణ, శ్రీను, గోపాల్‌రెడ్డి, చక్రాల ఉష, ఉదయ్‌కిరణ్, గాంధీ, ప్రకాష్, జయశ్రీ, సుశీల, సరళ, విజయ్‌కుమార్, దీప, దినేష్, గురుమూర్తి, జయరాం, శ్యామల, శివయాదవ్, పంతులు, కంఠా ఉదయ్, ప్రమీల, దీపిక, పద్మ, శ్రీకాంత్, ధనమ్మ, యోగి, మునిరెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పాలన తెచ్చుకుందాం





శ్రీకాళహస్తి: ప్రచారం చేస్తున్న మిద్దెల హరి, ప్రచారం చేస్తున్న శ్యామలమ్మ, కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెంచురెడ్డి

శ్రీకాళహస్తి: అన్ని వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి అన్నారు. పట్టణంలోని 6, 7వ వార్డుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలపించాలని అభ్యర్థించారు. గుమ్మడి బాలకృష్ణయ్య, మధుసూదన్‌రెడ్డి, గంజి వెంకటేష్, పార్థ, పసల కుమారస్వామి, బొజ్జ ప్రభాకర్, కల్యాణి, శేఖర్, రాఘవులు, జనార్దన్, పాల్గొన్నారు.

- ఎంపీ సోదరి శ్యామలమ్మ 11వ వార్డులో ప్రచారం నిర్వహించారు. లత, మాలతి, హరికృష్ణ, కైరానాబేగం, షకీలమ్మ, కుమారి, మంజుల, మునిరాజమ్మ, ఆమని, పద్మ, నాగమణి, శివ, మునికృష్ణ, కుప్పమ్మ, లక్ష్మి, సావిత్రి, రాణెమ్మ పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి విజయం సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి గెలవాలని విడుదల చేసిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. పుట్టు లీలావతి, చిట్టి, బాలసుబ్రహ్మణ్యం, వెంకటేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): ఉడమలపాడులో సర్పంచ్ మనోహర్, ముచ్చివోలులో నాయకులు శ్రీనివాసులురెడ్డి ప్రచారం నిర్వహించారు. గోపినాయుడు, కొమ్మనగుంట మోహన్, వసంత, రమేష్ నాయుడు, రవిచంద్రనాయుడు, సునీల్‌నాయుడు, మణినాయుడు, నరసింహులు పాల్గొన్నారు.

రేణిగుంట: గాజులమండ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీటీసీ జువ్వల ధనంజయరెడ్డి, యువజన విభాగం కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా రేణిగుంటలో వైస్ ఎంపీపీ సుజాత, ఉప సర్పంచ్ ఇర్ఫాన్ ప్రచారం చేశారు.

- రేణిగుంట సీబీఐడీ కాలనీలో 18 వార్డు సభ్యుడు ఇన్బనాథన్, బూత్ కన్వీనర్ నవీన్ రాజు, నాయకులు జాన్‌బాబు పాల్గొన్నారు

వరదయ్యపాళెం: వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి బందిల సురేష్ ప్రచారం చేశారు.

నాగలాపురం: పట్టణంలో జగనన్న కోసం మేము సిద్ధం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు అపరంజిరాజు జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, జిల్లా ప్రధానకార్యదర్శి జగదీష్ రెడ్డి, ఉప సర్పంచ్ సునీత, బీసీ కార్పొరేషన్ అధ్యక్షురాలు కల్పన, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎల్.సురేష్ పాల్గొన్నారు.

నారాయణవనం: సముదాయం, నారాయణవనం, గోవిందప్పనాయుడుకండ్రిగ, కొండలచెరువు, తిరువట్యంలో రాజీనామా చేసిన వలంటీర్లు ప్రచారం చేశారు.

కోబాకలో నవ్యకిరణ్..

ఏర్పేడు: కోబాక, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యకిరణ్ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ బుజ్జమ్మ, నేతలు చెంగల్రాయులు, గాండ్ల శివకుమార్, కృష్ణారెడ్డి, నరేష్, శ్యాంప్రసాద్, కరుణాకర్ పాల్గొన్నారు.

- మండలంలోని చెన్నంపల్లి సర్పంచ్ తిరుమల లక్ష్మి ఆధ్వర్యంలో రమేష్, మణి, మార్కొండయ్య గ్రామం, అరుంధతివాడలో ప్రచారం చేశారు.





కోబాకలో నవ్యకిరణ్, గాజులమండ్యంలో గంగారి రమేష్, సముదాయంలో ప్రచారం చేస్తున్న వలంటీర్లతో సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి





రేణిగుంటలో..నాగలాపురంలో నేతలు..చెన్నంపల్లిలో స్థానికులు

ఆధ్యాత్మిక పరిమళాలు..
జాతీయస్థాయి సంస్థలు

నియోజకవర్గ ముఖచిత్రం
శ్రీకాళహస్తి


మూగ జీవాలకు ముక్తినిచ్చిన క్షేత్రం.. వాయులింగేశ్వరుని స్వయంభూ క్షేత్రం.. భక్తకన్నప్ప నడయాడిన నేల.. పురాతన శైవక్షేత్రాలకు పుట్టినిల్లు.. కలంకారీ కళ పేరు వింటే గుర్తొచ్చే ఊరు శ్రీకాళహస్తి.. ఇక్కడ చేతి వృత్తులకు కొదవలేదు... ఆధ్యాత్మికంగానే కాకుండా పారిశ్రామిక, విద్యా కేంద్రంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం, రేణిగుంట రైల్వే జంక్షన్, ఐఐటీ, ఐజర్ వంటి జాతీయస్థాయి ప్రఖ్యాత ఉన్నత విద్యా సంస్థలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కొలువుదీరి ఉన్నాయి. రాజకీయాలలో శ్రీకాళహస్తి ప్రజల తీరు అనూహ్యం. దక్షిణ భారతదేశంలోనే అత్యంత పురాతన శైవ క్షేత్రం చోళుల కాలంనాటి గుడిమల్లం పరశురామేశ్వరాలయం ఈ నాటికీ పురావస్తుశాఖ ఆధీనంలోనే నడుతోంది. స్వర్ణముఖీ నదీ పరవళ్లు , తెలుగుగంగ వంటి జలాశయాలు ఇక్కడి రైతులను సుసంపన్నులను చేస్తున్నాయి.

– రేణిగుంట

- పురాతన శైవక్షేత్రాలకు పుట్టినిల్లు
- కలంకారీ, చేనేత, పూసల పరిశ్రమలకు జాతీయస్థాయి ఖ్యాతి
- పారిశ్రామికాభివృద్ధి.. జాతీయ విద్యాసంస్థలకు నెలవు
- అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే జంక్షన్‌లతో గుర్తింపు

నియోజకవర్గ స్వరూపం:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొలుత శ్రీకాళహస్తి పట్టణం, రూరల్ మండలం, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం మండలాలుండేవి. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత కేవీబీ పురం మండలం సత్యవేడు నియోజకవర్గంలో చేరి, తిరుపతి నియోజకవర్గంలోని ఉన్న రేణిగుంట మండలం ఈ నియోజకవర్గంలో వచ్చి కలిసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సత్యవేడు, తిరుపతి, నగరి, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు సరిహద్దులుగా ఉన్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు భిన్నమైనవి. అనంతపురం జిల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా 1955లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి గెలిచారు. అలాగే 1985లో టీడీపీ తరపున అతి సామాన్య కుటుంబానికి చెందిన సత్రవాడ మునిరామయ్య ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. ఏడు సార్లు కాంగ్రెస్, ఏడుసార్లు టీడీపీ, రెండు సార్లు స్వతంత్రులు, ఒక పర్యాయం వైఎస్సార్ సీపీ, ఒక పర్యాయం ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ మూడు పర్యాయాలు ఉప ఎన్నికలు చోటుచేసుకున్నాయి. 1955లో ఎమ్మెల్యే అద్దూరి బలరామిరెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఒక సారి, అద్దూరి బలరామిరెడ్డి మృతి చెందారన్న కారణం చేత 1974లో, ఎన్నికలు సరిగా జరగలేదన్న కారణంగా 1985లో ఉప ఎన్నికలు వచ్చాయి. కాగా 1955లో ఒక్కసారి మాత్రమే శ్రీకాళహస్తి, ఏర్పేడు రెండు నియోజకవర్గాలుగా ఏర్పడి ఎన్నికలు జరగగా శ్రీకాళహస్తికి నీలం సంజీవ రెడ్డి, ఎస్సీ రిజర్వుడు ఏర్పేడుకు పి.సింగారయ్య కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు.



శ్రీకాళహస్తి ముఖచిత్రం



రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం

నియోజకవర్గంలో ప్రత్యేకతలు:

- శ్రీకాళహస్తి పట్టణంలో ప్రఖ్యాత శైవక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయం ఉంది. దేశ, విదేశాల నుంచి నిత్యం ఇక్కడకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని రాహు,కేతు సర్పదోష నివారణ పూజలు ఇక్కడ ప్రత్యేకం.
- ఏర్పేడు మండలం గుడిమల్లంలోని శ్రీపరశురామేశ్వరాలయం దక్షిణ భారతదేశంలోనే అతి ప్రాచీన శైవక్షేత్రంగా చరిత్రపుటల్లో నిలచింది.
- 1971లో రేణిగుంటలో తిరుపతి విమానాశ్రయాన్ని ఏర్పాటు చేశారు. 2014లో అంతర్జాతీయ విమానాశ్రయంగా అప్‌గ్రేడ్ చేశారు.
- 1869లో రేణిగుంట నుంచి పుత్తూరుకు దేశంలోనే తొలి రైల్వే లైన్ నిర్మించారు.
- ఏర్పేడు సమీపంలో ఐఐటీ, ఐజర్ వంటి ప్రఖ్యాత జాతీయ విద్యాసంస్థలు నెలకొల్పడంతోపాటు అనేక బహుళజాతి సంస్థలు, పరిశ్రమలు నియోజవకర్గంలో వెలియడంతో నియోజకవర్గ ముఖచిత్రమే మారిపోయింది.
- శ్రీకాళహస్తి కలంకారీ కళ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందింది.
- ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలోని పూసల పరిశ్రమ, జంగాలపల్లి నల్లగాజుల తయారీ పరిశ్రమను నమ్ముకుని వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయి.
- రేణిగుంట సమీపంలో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసి పలు మల్టీనేషనల్ కంపెనీలను స్థాపించి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

పథకాల గణాంకాలు:

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం(రూ.కోట్లలో)
1. జగనన్న అమ్మ ఒడి	29,674	44.51
2. వైఎస్సార్ పెన్షన్ కానుక	27,953	312.27
3. వైఎస్సార్ చేయూత	16,738	71.14
4. వైఎస్సార్ ఆసరా	31,482	104.58
5. వైఎస్సార్ రైతు భరోసా	22, 193	97.35
6. వైఎస్సార్ సున్నా వడ్డీ	23,719	11.08
7. వైఎస్సార్ కాపు నేస్తం	2,573	96.14
8. ఉచిత పంటల బీమా	6,937	3.52
9. జగనన్న విద్యా దీవెన	13,627	61.32
10. జగనన్న వసతి దీవెన	7,933	14.93
11. వైఎస్సార్ నేతన్న నేస్తం	219	1.65
12. వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,716	6.74
13. వైఎస్సార్ బీమా	511	7.91
14. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	971	0.63
15. వైఎస్సార్ వాహన మిత్ర	2,485	7.82
నాన్ డీబీటీ పథకాలు		
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	4,294	9.13
జగనన్న గోరుముద్ద	5,067	4.67
జగనన్న విద్యాకానుక	13,069	9.24
ఇళ్లస్థలాలు(భూసేకరణ, పరిహారం చెల్లింపు)	23,519 (976ఎకరాలు)	134.71కోట్లు
మొత్తం లబ్దిదారులు	2,12,161	
మొత్తం రూ.(కోట్లలో)	864.63	



ప్రస్తుతం నియోజకవర్గ ఓటర్లు 2,43,197
పురుషులు : 1,17,635
మహిళలు : 1,25,546
ఇతరులు 18

నియోజకవర్గ సమాచారం:

సచివాలయాలు– 79గ్రామ, 22వార్డు సచివాలయాలు
రైతు భరోసా కేంద్రాలు– 57
వెటర్నరీ ఆస్పత్రులు– 13
అర్బన్, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు– 43
ఎంఎస్‌ఎంఈలు– 573